
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 33.3 | కనిష్ఠం 22.2
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
ఆదివారం 25 ఆగస్టు 2024





● అడుగు లోతులోనే బోరు బావిలో కనిపిస్తున్న నీరు



అటకెక్కిన.. గిరి వికాసం!



● సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామంలో గిరిజన రైతు చేనులో గిరివికాసం పథకం కింద వేసిన బోరు బావి

- జిల్లాలోని ఏజెన్సీలో బీడు భూములకు గిరి వికాసం పథకం ద్వారా సాగునీరు
- పథకం అమలుకు అడుగడుగునా ఆటంకాలే..
- బోర్లు వేసినా.. విద్యుత్ మోటార్లు అందించని వైనం
- త్రీఫేస్ విద్యుత్ సరఫరాకు అటవీ శాఖ అధికారుల అడ్డంకులు
- ఏళ్ల తరబడి గిరిజన రైతులకు తప్పని ఎదురుచూపులు
- 2021-22లో అర్హులైన రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- జిల్లావ్యాప్తంగా 814 బోరు బావులు మంజూరు కాగా.. కేవలం 240 బోరు బావులు మాత్రమే తవ్వకం

ఆదిలాబాద్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన గిరి వికాసం పథకాన్ని అధికారులు అటకెక్కించారు. ఏజెన్సీ ప్రాంతంలోని బీడు భూములకు సాగునీటిని అందించి సస్యశ్యామలం చేసేందు కు అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయి. గిరిజన రైతుల పంట భూముల్లో బోరు బావులను తవ్వించి సాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2021-22 సంవత్సరంలో అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. దీంతో జిల్లావ్యాప్తంగా 8వేల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 242 మంది గిరిజన రైతులను ఎంపిక చేశారు. ముగ్గురు, నలుగురు రైతులకు కలిపి ఒక్కో బోరుబావిని మంజూరు చేశారు. ఇలా జిల్లావ్యాప్తంగా 814 బోరు బావులను మంజూరు చేయగా.. కేవలం 240 బోరు బావులను మాత్రమే తవ్వించారు. మిగితా బోరు బావులు వివిధ దశల్లో కనిపిస్తున్నాయి. జిల్లాలో సరిపడా నీటి వనరులు లేక.. ఎక్కువగా వర్షాధార పంటలనే సాగు చేస్తున్నారు. రెండవ పంటను పండించేందుకు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. నిధుల కొరత, అధికారుల నిర్లక్ష్యం, అటవీ శాఖ అనుమతులతో ప్రభుత్వ లక్ష్యం పూర్తిగా నీరుగారిపోతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

నాలుగేళ్లుగా ఎదురుచూపులే..

గత నాలుగేళ్లుగా బోరుబావుల కోసం గిరిజన రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ఏదో అడపాదడప బోరుబావులను తవ్వడం.. ఆపై వదిలేయడంతో పథక అమలుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డీఆర్డీఏ, ఐటీడీఏ, విద్యుత్, గ్రౌండ్ వాటర్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో పథక లక్ష్యం నెరవేరడం లేదు. ఏళ్ల తరబడి జాప్యం చేయడంతో గిరిజన రైతులు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో 814 బోరు బావులు మంజూరు కాగా.. ఇప్పటి వరకు కేవలం 240 బోరుబావులను మాత్రమే తవ్వి వదిలేశారు. అక్కడక్కడ కొన్ని విద్యుత్ మోటార్లను మాత్రమే బిగించారు. చాలాచోట్ల ఇప్పటికీ మంజూరైన బోరుబావులను తవ్విన దాఖలాలు లేవు. ఏళ్లు గడిచిపోతున్నా.. ఎదురుచూపులు తప్పడం లేదని రైతులు చెబుతున్నారు. వర్షాకాలం ప్రారంభమై రెండు మాసాలు గడిచిపోతోంది. మరో నెల రోజుల్లో యాసంగి ప్రారంభంకానుంది. వర్షాకాలంలో వర్షాధారంగా పంటలను పండించినా.. యాసంగిలో నీటి వసతి ఉంటేనే పంటలను పండించే పరిస్థితి ఉంటుంది. కొన్నిచోట్లనైతే బోరుబావుల ఆనవాళ్లే కనిపించకుండా పోతున్నాయి. బోరుబావులను మంజూరు చేయాలని అధికారుల చుట్టూ తిరిగినా.. ఫలితం లేకపోవడంతో రైతులు సొంతంగానే బోరుబావులను తవ్వుకుంటూ నీటి వసతిని కల్పించుకుంటున్నారు.

అనుమతులు లేక అవస్థలు

ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతుల భూములు అటవీ సరిహద్దులను ఆనుకొని ఉండడంతో విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే శాఖల మధ్య సమన్వయం లేకపోవడం, ఉన్నా.. అటవీ శాఖ అనుమతుల్లో తీవ్ర జాప్యం జరుగడంతో పథక అమలుకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. ఇప్పటి వరకు 240 బోరు బావులను తవ్వినా.. 200 బోరు బావులకు మాత్రమే విద్యుత్ సరఫరా చేసేందుకు డిపాజిట్ చెల్లించినట్లు తెలుస్తుంది. దీంతో విద్యుత్ శాఖ విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టడం లేదని అధికారులు చెబుతున్నారు. అడవుల గుండా త్రిఫేస్ విద్యుత్‌ను సరఫరా చేసేందుకు అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పనులు మరింత ఆలస్యమవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. వర్షాకాలం సీజన్‌లో విద్యుత్ స్తంభాలను వేయడం కష్టసాధ్యంగానే మారింది. మళ్లీ వేసవిలోనే పనులను ప్రారంభించే అవకాశం ఉంటుంది. అప్పటి వరకైనా అటవీ శాఖ అనుమతులు పూర్తయితేనే త్రిఫేస్ సరఫరాకు ఆటంకాలు ఉండవని చెబుతున్నారు. ముఖ్యంగా ఐటీడీఏ, ఇరు శాఖలతో సమన్వయం చేస్తూ గిరి వికాస పథకం అమలుపై ప్రత్యేకదృష్టిని సారించాల్సి ఉంది. కానీ ఐటీడీఏ నిర్లక్ష్యం కారణంగానే ఇతర శాఖలు దృష్టి సారించడం లేదని తెలుస్తుంది. అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారింది. నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని గిరిజన రైతు లు వాపోతున్నారు. ఇప్పటికే జిల్లా ఇన్‌చార్జీ మంత్రితో పాటు సంబంధిత ఎమ్మెల్యేలకు, అధికారులకు ఫిర్యాదులు చేసినా పనులు ముందుకు సాగడం లేదని జిల్లాలోని గిరిజన రైతులు వాపోతున్నారు.



రెండు, మూడేళ్లుగా త్రీఫేస్ కరెంట్ లేదు

: పెందూరు రాధాబాయి, రిమ్మ గ్రామం, సిరికొండ మండలం

గిరి వికాసం పథకం కింద నాతో పాటు కోసేరావు అనే రైతును కలిపి బోరుబావిని తవ్వారు. సరిపడా నీళ్లు వచ్చినా.. రెండు, మూడేళ్లుగా త్రీఫేజ్ కరెంట్ లేకపోవడంతో బోరు మోటార్‌ను బిగించడం లేదు. విద్యుత్‌ను సరఫరా చేసి ఉంటే రెండు పంటలను పండించుకునే అవకాశం ఉండేది. ఇప్పటికే పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోవడం లేదు. నీళ్లు లేకపోవడంతో వర్షాధార పంటల పైనే ఆధారపడాల్సి వస్తుంది.





విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నాం

: సాయన్న, డీఆర్డీఏ పీడీ, ఆదిలాబాద్

జిల్లాలో గిరి వికాస పథకం కింద తవ్విన బోరుబావులకు విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే విద్యుత్ శాఖకు రూ.2 కోట్లకు పైగా చెల్లించడం జరిగింది. వర్షాకాలం కావడంతో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. చాలా గ్రామాలలో బోరుబావులకు విద్యుత్‌ను సరఫరా చేసి అందుబాటులోకి తీసుకొచ్చాం. కొన్ని గ్రామాల్లోనే అటవి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. త్వరలోనే అనుమతులు తీసుకుని త్రిఫేజ్ విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం. వర్షాలు తగ్గుముఖం పట్టగానే పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

సంక్షిప్త సమాచారం

నేడు జాబ్ మేళా

బోథ్, ఆగస్టు 24: నిర్మల్ జిల్లా కేంద్రంలో దీక్ష జూనియర్ కళాశాలలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్ప సేవా సంఘం విన్నర్స్ అప్లికేషన్ ప్రసన్న హరి కృష్ణ సహకారంతో నిర్వహించే ఈ జాబ్ మేళాలో 60 కంపెనీలకు పైగా ప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

బోథ్ సహకార సంఘంపై విచారణ ప్రారంభం

బోథ్, ఆగస్టు 24: బోథ్ సహకార సంఘంలో జరుగుతున్న పలు అంశాలపై ఆరుగురు డైరెక్టర్లు జిల్లా కో ఆపరేటివ్ అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో సహకార సంఘం అధికారులు సంఘంలోని రికార్డులు సీజ్ చేసి తీసుకువెళ్లడం జరిగిందని పలువురు డైరెక్టర్లు సమావేశాలను ఏర్పాటు చేయడం లేదని, మహాజన సభను నిర్వహించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో జిల్లా అధికారులు ఫిర్యాదు చేసిన డైరెక్టర్లకు సంఘంలో జరుగుతున్న అంశాలను, చేసిన ఫిర్యాదులో వాస్తవాలను తమ దృష్టికి తీసుకురావాలని రాత పూర్వకంగా ఒక్కొక్కరు జవాబు రాసి పంపాలని డైరెక్టర్లకు నోటీసులు జారీ చేశారు. దీంతో సంఘంలో పలు జరిగిన అంశాలపై వేగవంతంగా దర్యాప్తు ప్రారంభించారు.



మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి : ఎస్టీయూ

బజార్‌హత్నూర్, ఆగస్టు 24: మండలంలో ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సంఘ సభ్యత్వ నమోదు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూగ శ్రీనివాస్, జాదవ్ అశోక్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే మంజూరు చేయాలని, అన్ని రకాల బిల్లలను క్లియర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా గిరిజన పాఠశాలల్లో బదిలీలు, పదోన్నతులలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉన్నతీకరించిన ఆశ్రమ పాఠశాలల్లో పోస్టులను మంజూరు చేయాలని, ఉపాధ్యా ఉద్యోగుల పట్ల శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, అలాగే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బత్తూరి సంతోష్, కార్యదర్శి బానోత్ మనోహర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి

● డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణ ● కేఆర్‌కే కాలనీలో ఇంటింటా అంటు వ్యాధుల నివారణపై అవగాహన ● పాల్గొన్న జిల్లా మలేరియా అధికారి



కొత్తూరులో పర్యటిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన



పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ..

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 24: పట్టణంలోని డెంగ్యూ ప్రభావిత ప్రాంతాల్లో శనివారం విస్తృతంగా డ్రై డే నిర్వహించారు. డెంగ్యూ ప్రభావిత ప్రాంతమైన పట్టణంలోని కేఆర్‌కే కాలనీలో డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణ ఇంటింటికీ తిరుగుతూ అంటువ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఇండ్లలో నిల్వ ఉంచుకున్న నీటిలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున ఆ నీటిని పారేయించారు. కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వ్యాధుల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

● పరిసర పాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తలమడుగు: అంటువ్యాధులు ప్రబలకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన మనోహర్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తూరు, మందగూడ తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు ఎక్కువ పడుతున్నందున అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ముందుస్తుగా గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్మాణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గ్రామ పంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలినా.. వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం కొత్తూరు గ్రామంలోని పాఠశాలను తనిఖీ చేసి వివరాలసీ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, మండల విద్యాధికారి డాక్టర్ హరీష్, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్, ఆగస్టు 24: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమాన్ని కోలాం, తోటి గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవీటీజీ ఏపీవో డాక్టర్ కుడిమెత మనోహర్ అన్నారు. మండలంలోని దొంగచింత గ్రామంలో నిర్వహించిన జన్‌మన్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆధార్‌కార్డులలో ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకోవాలని వివరిస్తూ బ్యాంకు ఖాతాలను తెరుచకోవాలని సూచించారు. అంతేకాకుండా అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఆయుష్మాన్ భారత్ నమోదు చేయిస్తామన్నారు. పీవీటీజీ గిరిజనులు అందరికీ పీవీటీజీ సర్టిఫికెట్లు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ జేడీఎం నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకంపై అవగాహన సదస్సు

నేరడిగొండ, ఆగస్టు 24: మండలంలోని లఖంపూర్ గ్రామంలో శనివారం గృహజ్యోతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏడీఈ డీపీఈ వై.విజయసారథి హాజరై మాట్లాడారు. గృహ జ్యోతిలో భాగంగా సబ్సిడీ రాని వారు ఎంపీడీవో కార్యాలయంలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, ప్రతీఒక్కరు విద్యుత్ మీటరు ఉపయోగించుకోవాలని, మీటరు లేని వారు దరఖాస్తు పెట్టుకొని, కొత్త మీటరు నెంబరుని ప్రజాపాలన దరఖాస్తుకి జత చేస్తే జీరో కరెంట్ బిల్లు వస్తుందని తెలిపారు. మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ అధికారికి సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డీపీఈ విద్యుత్ అధికారి (ఏఈ) యోగేష్, లైన్‌మన్ రమేష్, విద్యుత్ విజిలెన్స్ కానిస్టేబుల్ నాగరాజు బారే, గ్రామస్థులు పాల్గొన్నారు.



పథకంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు



బండలనాగాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

అంగన్‌వాడీలో నాణ్యమైన భోజనం పెట్టాలి

తాంసి, ఆగస్టు 24: మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని ఎంపీడీవో గడ్డం మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బండలనాగాపూర్ గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అయితే అంగన్‌వాడీ కేంద్రానికి ఎంత మంది పిల్లలు వస్తున్నారు? గ్రామంలో ఎంత మంది గర్భిణులు ఉన్నారు? ఇప్పటి వరకు ఎలాంటి పరీక్షలు చేశారనే విషయంపై ఆరా తీశారు. పిల్లలకు గుడ్లు ఎలా పంపిణీ చేస్తున్నారోతి? కుటుంబ సభ్యులను అడిగి విషయాలను తెలుసుకున్నారు. ప్రతిరోజు ఎలాంటి భోజనం వడ్డిస్తున్నారో? ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న భోజనాన్ని వడ్డించాలని సూచించారు.

● రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలి

తాంసి: ఉపాధి పథకంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను పెంచి పోషించాలని పలువురు అధికారులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నాటిన మొక్కలను పరిశీలించారు. ప్రస్తుతం ఎన్ని మొక్కలు నాటారు అనే విషయంపై ఆరా తీశారు. నాటిన మొక్కలు ఏ మేరకు పెరిగాయో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ కుటుంబరావు, ఎంపీడీవో గడ్డం మోహన్‌రెడ్డి, ఏపీవో విజయలక్ష్మీ, తదితరులు ఉన్నారు.



భీమ్‌రావు వర్ధంతికి రావాలని పీవోకు ఆహ్వానం అందిస్తున్న ఆదివాసీలు

ఐటీడీఏ పీవోకు ఆదివాసీల ఆహ్వానం

ఉట్నూర్, ఆగస్టు 24: మొదటి గిరిజన శాఖ మంత్రి కొట్నాక భీమ్‌రావు వర్ధంతికి హాజరు కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తకు ఆహ్వానం అందించారు. ఈనెల 29న ఉట్నూర్‌లో భీంరావు వర్ధంతి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అభిగ్నవ్ మాలవీయ, రాజ్‌గోండుసేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావు, జిల్లా అధ్యక్షుడు వెడమ కొద్దు, రాజ్‌గోండు సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గేడం నీరంజన్, ఉట్నూర్ డివిజన్ అధ్యక్షులు ఆత్రం ప్రకాష్, ఉట్నూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మడావి బాలాజి, ఉట్నూర్ మండలరాజ్‌గోండు సేవా సమితి అధ్యక్షుడు గుడిపెల్లి భీమన్న, రాజ్‌గోండు సేవా సమితి నాయకులు ఆత్రం ముకుందరావు, తదితరులు పాల్గొన్నారు.

28న జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

ఉట్నూర్, ఆగస్టు 24: హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జ్మదిన వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 28న జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించనున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్త శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఉదయం 8గంటలకు స్థానిక కొమురంభీం ప్రాంగణం ప్రధాన గేటు నుంచి క్రీడా ర్యాలీ ప్రారంభవుతుందని పీవో పేర్కొన్నారు. అంతేకాకంఉడా ఈ సందర్భంగా హాకీ ప్రదర్శన పోటీ ఉం టుందన్నారు. అలాగే 2023-24 సంవత్సరంలో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న ఉమ్మడి జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల, ఆదర్శ క్రీడా పాఠశాలల విద్యార్థులు సాధించిన మెడల్స్ సందర్భంగా వారిని గౌరవంగా సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ నెల 29న అన్ని ఆశ్రమ పాఠ శాలలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించాలని ఆదేశించారు. క్రీడల పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను అభినందించాలని సూచించారు.

విద్యుత్ స్తంభాలకు లైట్లు పెట్టరూ!

నార్నూర్, ఆగస్టు 24: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్, ఎస్సీ కాలనీ, గోండుగూడ ప్రాంతాలలో పలు చోట్ల విద్యుత్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అసలే వర్షాకాలం అని, రాత్రి వేళ చీకటిగా ఉంటోందని వాపోయారు. పలుచోట్ల విద్యుత్ బల్బులు పని చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. పంచాయతీ అధికారులకు వీధి దీపాలు ఏర్పాటు చేయమని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సమస్య పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సదా మీ సేవలో...
పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్న యెడల ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..
ఆదిలాబాద్ - 93983 85917
ఇచ్చోడ - 85000 38312
అసిస్టెంట్ సర్కులేషన్ మేనేజర్: 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు : ఏపీడీ

తాంసి, ఆగస్టు 24: ఉపాధి పథకంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏపీడీ కుటుంబ రావు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండలంలోని ఆయా గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధి పథకం సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు నాణ్యతగా లేకుంటే.. ఆ బాధ్యత సంబంధిత సిబ్బందిదేనన్నారు. కూలీలకు ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పులు బిల్లులు అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా పనుల పరిశీలన ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. మండలంలో చేపట్టిన ఉపాధి పనులపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు.



వివరాలను తెలుసుకుంటున్న ఏపీడీ



ఇన్‌చార్జీ డీడీకి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యూలర్ వార్డెన్లను నియమించాలి : బీఆర్‌ఎస్వీ

ఉట్నూర్, ఆగస్టు 24: ఉట్నూర్ ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు కాని జూనియర్, డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల మేనేజ్‌మెంట్ వసతి గృహాలలో పౌష్టిక ఆహారాన్ని అందించి వారి భవిష్యత్తును కాపాడడానికి రెగ్యూలర్ వార్డెన్‌లను నియమించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది. ఉట్నూర్ డివిజన్ ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలల్లో కాని కళాశాలల్లోని హాస్టల్లో ఇన్‌చార్జీ వార్డెన్‌లుగా విధులు నిర్వహిస్తున్న వాళ్లను, తక్షణమే తొలగించి రెగ్యూలర్ వార్డెన్‌లని నియమించాలని కోరుతూ శనివారం భారత రాష్ట్ర సమితి నాయకులు ఇన్‌చార్జీ డీడీ వసంతరావుకు మెమోరాండం అందించారు. ఒక హాస్టల్లో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తూ మరోక హాస్టల్‌కు అదె వార్డెన్ విధులు నిర్వహించడం పట్ల సమయం సరిపోక విద్యార్థులకు సరైన న్యాయం జరగడం లేదని, కావున ఒక హాస్టల్‌కు ఒకే రెగ్యూలర్ వార్డెన్‌ను నియమించి విద్యార్థులకు సరైన పౌష్టిక ఆహారాన్ని అందించి న్యాయం చేయాలని కోరినట్లు జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ తెలిపారు. అదేవిధంగా ఆదివాసీ గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించాలని, ఆదివాసీ గిరిజన పిల్లలను విద్యావంతులను చేసేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని విద్యా సంస్థలను ఏర్పాటు చేసి వారిని భావి భారత పౌరులుగీ తీర్చిదిద్దాలని కోరడం జరిగిందన్నారు. అయితే ఇటీవల కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ ఆశ్రమ పాఠశాలల్లో అందించే ఆహారాన్ని తిని విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయని, ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా చూడాలని కోరడం జరిగిందన్నారు. ఇందులో బీఆర్‌ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముజీబ్, దుట మహేందర్, బాబా శ్యామ్, కుర్సెంగ భూమన్న, జాదవ్‌రవి, బాలాజి, అన్వేష్, హైమద్, తాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంగీత 70 - ఆర్.సి.పురం | ఈశ్వర్ 70 - అత్తాపూర్
శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ | శివశక్తి 70ఎంఎం - కాప్రా

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



SAB CREATIONS THRO PRK FILMS 9154578901 / 8919077130



మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15am
SARTHAK MOVIES

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్
RUSHIKESHWAR FILM 9849076540

నవ్వుల పండుగ... నేడే చూడండి
విజయవంతమైన 2వ వారం



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
GEETHA FILM DISTRIBUTERS

RECORD BREAKING OPENINGS



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.30pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
GLOBAL CINEMAS RELEASE

DOUBLE ISMART DOUBLE ENTERTAINMENT
విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.30
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30
రంగ 70 - జీడిమెట్ల 11.00,6.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
పృథ్వీ ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
తాక్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,6.15
గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,6.00



MYTHRI THEATRES విమల్ 70ఎంఎం ఎ/సి - బాలానగర్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ | తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



MYTHRI THEATRES విమల్ 70ఎంఎం ఎ/సి - బాలానగర్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నిర్మల్ జిల్లాలో ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత

● ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి 15.800ల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో


కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువన గోదావరికి వరద నీటిని వదులుతున్న దృశ్యం


స్వర్ణప్రాజెక్టు గేటు ద్వారా వరద నీరును వదిలిపెట్టిన దృశ్యం

ఖానాపూర్, ఆగస్టు 24 : ఎగువన కురుస్తున్న వర్షాలకు కడెం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు శనివారం ఉదయం ప్రాజెక్టు మూడు వరద గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700ల అడుగులు కాగా ప్రస్తుతం 698.700ల అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 7.603 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7.264 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి శనివారం 15,800ల క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో రూపంలో వచ్చి చేరుతుండడంతో మూడు వరద గేట్లను ఎత్తడం ద్వారా 16,551 క్యూసెక్కుల నీటిని దిగువన గోదావరిలోకి వదులుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

స్వర్ణప్రాజెక్టు గేటు ఎత్తివేత

సారంగాపూర్, ఆగస్టు 24 : మండలంలో గల స్వర్ణ ప్రాజెక్టు ఎగువ ప్రాంతమైన మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షానికి స్వర్ణ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు మొత్తం నీటి సామర్థ్యం 1183 అడుగులకు గాను 1183 అడుగుల వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు గేటును ఎత్తి 2080 క్యూసెక్కుల వరద నీరును దిగువ ప్రాంతానికి వదిలిపెట్టారు. ప్రస్తుతం 1500 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. అలాగే స్వర్ణ వాగు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు తెలిపారు.

కాల్వ లక్ష్మీ నరసింహస్వామికి

మొక్కులు చెల్లించుకున్న భక్తులు


కాల్వ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

దిలావర్‌పూర్, ఆగస్టు 24 : మండలంలోని శ్రీ కాల్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రావణ శనివారం కావడంతో భక్తులు లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేకపూజలు చేశారు. స్వామివారి కోనేరులో పవిత్ర స్నానాలు చేశారు. లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఎమ్మెల్సీ కోదండరాంకు సదర్మాట్ జ్ఞాపిక అందజేత

ఖానాపూర్, ఆగస్టు 24 : హైదరాబాద్ బోరబండలోని సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్‌లో నిర్వహిస్తున్న టీజేఎస్ రాజకీయ శిక్షణ తరగతులకు శనివారం ఆ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఖానాపూర్‌కు చెందిన కడపత్రి తిలక్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు సదర్మాట్ జ్ఞాపిక (ఫోటో)ను అందజేశారు. అనంతరం జిల్లాలో పార్టీ నిర్వహించిన కార్యక్రమాల వివరాలను శాసనసభ, లోక్‌సభ ఎన్నికల ప్రచారం వివరాలను పార్టీ అధ్యక్షుడు తెలియజేసినట్లు తిలక్‌రావు ఆంధ్రజ్యోతికి ఫోన్ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన నాయకులు మల్లారెడ్డి, రమేష్, వెంకట్, తదితరులు పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు


భైంసాలోఆల్ఫోర్స్ హైస్కూల్ రాధా కృష్ణుల వేషధారణలో విద్యార్థులు


దశావతారాల వేషాధారణలో చిన్నారులు

భైంసా,ఆగస్టు 24 : పట్టణ పరిధిలోని పలు ప్రైవేట్ విద్యా సంస్థల్లో శనివారం గోకులాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక రాహుల్‌నగర్ కాలనీ పరిధిలోని అల్ఫోర్స్ హైస్కూల్‌లో జరిగిన గోకులాష్టమి వేడుకలు ఆహూతులను విశేషంగా అలరారించాయి. పాఠశాలకు చెందిన విద్యార్థులు గోపికల, శ్రీ కృష్ణుని వేషాధారాణలతో చేపట్టిన ప్రదర్శనలతో పాటు ఉట్టి కొట్టే కార్యక్రమాలు అందరిని అకట్టుకున్నాయి. దశావతారాలతో విద్యార్థులు నాటికలు, గేయాల రూపంలో శ్రీకృష్ణుని జీవిత చరిత్రను తెలిపే ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ టెక్నో స్కూల్‌లో ..

నిర్మల్ కల్చరల్ : నిర్మల్‌లోని వశిష్ట ఇంపెల్స్ ఈ టెక్నో స్కూల్‌లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. రాధాకృష్ణుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కరస్పాండెంట్ మాధవి, దేవిదాస్, తదితరులు పాల్గొన్నారు.

విజయ ఉన్నత పాఠశాలలో..

నిర్మల్ అర్బన్, ఆగస్టు 24 : నిర్మల్‌లోని విజయ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలో 'ఉట్టి కొట్టి' చూపరులను ఆకర్షింపజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మంచిర్యాల నాగభూషణం విద్యార్థులను అభినందిస్తూ పోషకులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీరం విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సిర్గాపూర్ ఫ్లేర్ హైస్కూల్‌లో..

దిలావర్‌పూర్, ఆగస్టు 24 : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సిర్గాపూర్ ఫ్లేర్ హైస్కూల్‌లో ముందస్తుగా నిర్వహించారు. ఈ నెల 25న శ్రీకృష్ణ జన్మాష్టమి ఉండగా ఆ రోజు సెలవుదినం కావడంతో విద్యార్థులకు పండుగలు, వాటి విశిష్టతలు, సాంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ముందస్తుగా వేడుకలు నిర్వహించినట్లు యాజమాన్యం వివరించింది.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..

ఖానాపూర్, ఆగస్టు 24 : మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని పలువురు చిన్నారులు శ్రీకృష్ణుడు, బలరాముడుతో పాటు గోపికలు, గోప బాలుర వేషధారణలు వేశారు.

ఖానాపూర్‌లో డెంగ్యూతో ఒకరి మృతి


తొంటికూరి రంజిత్ (ఫైల్)

ఖానాపూర్, ఆగస్టు 24 : డెంగ్యూ వ్యాధి బారిన పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఖానాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే స్థానికులు తెలిపిన కథనం ప్రకారం... ఖానాపూర్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన తొంటికూరి శ్రీనివాస్ సరిత దంపతుల కుమారుడైన తొంటికూరి రంజిత్(30) గత వారం రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నాడు. దీంతో ఖానాపూర్‌లో వైద్యపరీక్షలు నిర్వహించి నిర్మల్ తరలించగా రంజిత్ డెంగ్యూ బారిన పడినట్లు వైద్యులు తెలిపారు. దీంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి రంజిత్ మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని ఖానాపూర్ శ్రీరామ్‌నగర్‌లోని వారి స్వగృహానికి తరలించి శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతి చెందిన రంజిత్‌కు భార్య ప్రవళిక, రెండేళ్ల కూతురు ఉన్నారు. చిన్న వయసులోనే రంజిత్ మృతి చెందడంతో వారి కుటుంబంతో పాటు ఖానాపూర్ శ్రీరామ్‌నగర్‌లో సైతం విషాదఛాయలు అలుముకున్నాయి.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి


మృతి చెందిన బండారే మారుతి

భైంసా, ఆగస్టు 24 : పట్టణంలోని ఏపీనగర్ కాలనీ పరిధిలో విద్యుదాఘాతంతో వ్యక్తి ఒకరు మృతి చెందినట్లుగా భైంసా టౌన్ ఎస్ఐ గౌస్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన కథనం ప్రకారం కాలనీకు చెందిన బండారే మారుతి (45) అనే వ్యక్తి శుక్రవారం కూలీ పనుల నిమిత్తం వెళ్లి విద్యుదాఘాతంతో మృత్యువాత పడ్డాడు. అక్కడి ప్రాంతంలోని ఇంట్లో విద్యుత్ పనులు నిర్వహిస్తుండగా షాక్ తగులడంతో మృతి చెందాడు. శుక్రవారం ఇంటి నుంచి పనుల నిమిత్తం బయటకు వెళ్లిన బండారే మారుతి రాత్రి వరకు తిరిగి రాకుండా పోయాడు. శనివారం ఉదయం వేళలో కుటుంబీకులు పనిచేస్తున్న చోటుకు వచ్చి వెతుకుతుండగా విద్యుత్ షాక్‌తో బండారే మారుతి చెందిన ఘటన వెలుగు చూసినట్లుగా పెర్కొన్నారు. ఈ మేరకు బాధిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా టౌన్ ఎస్ఐ గౌస్ తెలిపారు.

ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా

నేటి నుంచి ఆమరణ నిరాహార దీక్ష

దిలావర్‌పూర్, ఆగస్టు 24 : మండలంలో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా దిలావర్‌పూర్ గ్రామస్థులు ఆమరణ దీక్షకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఐదు నుంచి పది మంది రైతులు ఆమరణ నిరాహార దీక్ష చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో ఉద్యమం ఎటు తిరిగి ఎటు దారి తీస్తుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

మస్కాపూర్ కేజీబీవీలో బోధనేతర సిబ్బంది

నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఖానాపూర్, ఆగస్టు 24 : మండలంలోని మస్కాపూర్‌లో గల కేజీబీవీ పాఠశాలలో బోధనేతర సిబ్బంది నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మధుసూదన్ తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో అసిస్టెంట్ కుక్ పోస్టు బీసీ-ఏ విభాగంలో జనరల్ అభ్యర్థులకు, మరో అసిస్టెంట్ కుక్ పోస్టు ఎస్సీ మహిళ అభ్యర్థులకు, స్కావెంజర్ పోస్టు ఎస్టీ జనరల్ అభ్యర్థులకు కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 31లోపు దరఖాస్తులను అందజేయాలన్నారు.

నిర్మల్ జిల్లాలో విస్తారంగా వర్షాలు


భైంసా ప్రాంతంలో పంట చేలలో నిలిచిన వర్షపు నీరు

నిర్మల్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో క్రమం తప్పకుండా వర్షాలు కురుస్తున్నాయి. నిర్మల్ జిల్లా సగటు వర్షపాతం 47 మిల్లీమీటర్లు కాగా.. జిల్లాలో అత్యధికంగా ముథోల్ మండలంలో 85 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా ప్రధాన సాగునీటి ప్రాజెక్టులైన కడెం ప్రాజెక్టుతో పాటు స్వర్ణ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరుతుంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 7.603 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 7.220 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి 3,410 క్యూసెక్కుల వరద నీరు రాగా, ఒక వరద గేటు ఎత్తి దిగువనున్న గోదావరిలోకి 3,555 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే స్వర్ణ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 1.484 టీఎంసీలుగా కాగా ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 1.484 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి 1500ల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు ఒక వరద గేటు ఎత్తి దిగువనున్న సుద్దవాగులోకి 2,080 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు.

● భైంసా డివిజన్‌లో 53 మి.మీటర్ల వర్షపాతం నమోదు

భైంసా,ఆగస్టు 24 : డివిజన్ పరిధిలో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గత వారం రోజులుగా వరుణుడి కరుణ కోసం గాను ఎదురు చూస్తున్న రైతన్నలు మురిసిపోయేలా వరుణ దేవుడు కరుణించాడు. శుక్రవారం సాయంత్రం వేళలో ప్రారంభమైన వరుణుడి జోరు శనివారం కూడా కొనసాగింది. దీంతో గత కొంత కాలంగా వర్షాలు లేక వాడిచూపుతున్న వివిధ రకాల పంటల పైర్లన్నీ విస్తారంగా కురిసిన వర్షాలతో ప్రాణం పోసుకున్నాయి. వరుణిడి కరుణ లేక పంటలపై ఆందోళన చెందుతున్న తరుణంలో ఆశాజనకంగా వర్షాలు కురిసిన నేపథ్యంలో అన్నదాతలు ఉబ్బితబ్బిబ్బైపోయారు. శనివారం డివిజన్ పరిధిలో 53 మి.మీటర్ల వర్షం కురిసింది. ముథోల్ మండలంలో 85.8 మి.మీటర్లు, కుంటాల మండలంలో 45.2 మి.మీటర్లు, లోకేశ్వరం మండలంలో 28.4 మి.మీటర్లు, తానూర్ మండలంలో 60.8 మి.మీటర్లు, భైంసా మండలంలో 56.2 మి.మీటర్లు, బాసర మండలంలో 59 మి.మీటర్లు, కుబీర్ మండలంలో 33.8 మి.మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది.

● జలమయమైన పంటచేలు

విస్తారంగా వర్షాలు కురిసిన నేపథ్యంలో డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో గల పంటచేలు జలమయమయ్యాయి. భైంసా పట్టణంతో పాటు అన్ని ప్రాంతాలు భారీ వర్షంతో తడిసిముద్దయ్యాయి. అంతర్గత రోడ్లపై వర్షపు నీరు ఉధృతితో ప్రవహించడం మూలంగా పలు ప్రాంతాల్లో రాకపోకలకు అటంకాలు ఏర్పడ్డాయి. రోడ్లపై ఏర్పడ్డ గుంతలలో వర్షపు నీరు వాహన చోదకులు అవస్థల పాలయ్యారు. లోతట్టు ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాలు వర్షపు నీరు నిలిచి చిన్నపాటి కుంటలను,చెరువులను తలపించాయి.

ఘనంగా నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ

మామడ రూరల్, ఆగస్టు 24 : మండలంలోని పొన్కల్ గ్రామ సమీపంలోని గోదావరినది తీరం వద్ద వెలసిన నాగదేవత ఆలయం సదర్మాట్ మినీ బ్యారేజీ నిర్మాణంతో ముప్పుకు గురవుతుంది. దీంతో శనివారం ఆలయ, వీడీసీ సభ్యులు గ్రామ సమీపంలోని దూలగుట్ట వద్ద బాలాలయం నిర్మించి నాగదేవత విగ్రహ ప్రతిష్ఠాపన (జీర్ణోద్ధరణ) మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అచలాపూర్ మహదేవ వేద పాఠశాలవేద పండితులు ధీరజ్ శర్మ, సునీల్‌శర్మ, శ్రావణ్‌కుమార్ జోషి, అజయ్‌ల మంత్రోచ్ఛారణల మధ్య అభిషేకం, యజ్ఞం తదితర వంటి ప్రత్యేకపూజలు చేశారు. బ్యారేజీ సమీపంలో నూతన నాగదేవత ఆలయం నిర్మించే వరకు ఈ బాలాలయంలో నిత్యం పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు

చోరీకి గురైన మొబైల్‌ఫోన్లు అందజేత


మొబైల్‌ఫోన్లు అందజేస్తున్న ఎస్పీ

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 24 : జిల్లాలో చోరీకి గురైన 57 మొబైల్ ఫోన్లు శనివారం ఎస్పీ జానకి షర్మిల బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మొబైల్ ఫోన్లు చోరీకి గురైతే ఆందోళన చెందకుండా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పొందవచ్చునని అన్నారు. ఇప్పటి వరకు 878 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. సెల్ ఫోన్‌ల రికవరీ కోసం పోలీస్ స్టేషన్‌లో నోడల్ అధికారిని నియమించి శిక్షణ ఇచ్చామన్నారు. సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనే సమయంలోను జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఏవో యూనిస్ అలీ, శ్రీనివాస్, రామకృష్ణ, నరేందర్, శ్రీనివాస్, రాజేశ్వర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్, వేధింపులపై

పోలీసులకు ఫిర్యాదు చేయండి

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 24 : కళాశాల విద్యార్థినులు ఆకతాయిల వేధింపులు, ర్యాగింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసి రక్షణ పొందాలని షీ టీమ్స్ ఎస్సై బిట్ల పెర్సిస్ సూచించారు. శనివారం షీ టీమ్ భరోసా ఆధ్వ ర్యంలో మెడికల్ కళాశాల విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు గురైతే షీ టీమ్ నెంబర్ 8712659550 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ నెంబర్‌కే వాట్సాప్ ఫిర్యాదులు కూడా స్వీకరిస్తామన్నారు. ఆన్‌లైన్‌లో బాలికలు, మహిళలపై అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై నిఘా పెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరోసా కౌన్సిలర్ జ్యోతి, ఏఎన్ఎం స్వప్న, మహిళా కానిస్టేబుల్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

నిర్మల్ టౌన్, ఆగస్టు 24 : బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు అంజుకుమార్‌రెడ్డి అన్నారు. శనివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 26న సిర్గాపూర్‌లోని రుక్మారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రాంరావు పటేల్, పైడి రాకేష్‌రెడ్డిలు హాజరవుతున్నారన్నారు.

వీధి కుక్కల బెడదను నివారణకు చర్యలు

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 24: ఆదిలాబాద్ పట్టణంలో వీధి కుక్కల బెడదను నివారించేందుకు బల్దియా తరపున చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. శనివారం బంగారిగూడలోని డంపింగ్ యార్డు వద్ద జంతువుల సంరక్షణ కేంద్రంలో కొనసాగుతున్న వీధి కుక్కల స్టెరైజేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. పట్టణంలో వీధి కుక్కల వల్ల ఇబ్బందులు ఉంటే నేరుగా తనకు లేదా మున్సిపల్ కమిషనర్ తెలియజేయాలని సూచించారు. ఆయన వెంట కమిషనర్ ఖయర్ అహ్మద్ ఉన్నారు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 24: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

కడెంలో మళ్లీ సామూహిక సెలవుల కలకలం

● ఈసారి ఎంపీడీవో తీరుపై పంచాయతీ కార్యదర్శుల తిరుగుబాహుట

● ఎంపీడీవో మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ సామూహిక సెలవు పత్రం అందజేత

ఖానాపూర్, ఆగస్టు 24 : కడెం మండలంలో మళ్లీ అధికారుల సామూహిక సెలవుల కలకలం నెలకొంది. గత కొద్ది రోజుల క్రితం తహసీల్దార్ వైఖరికి నిరసనగా ఆ కార్యాలయ సిబ్బంది సామూహిక సెలవులపై వెళ్లిన విషయం మరువక ముందే కడెం మండలంలో మళ్లీ సామూహిక సెలవుల కలకలం రేకెత్తింది. ఈసారి సీన్ ఎంపీడీవో కార్యాలయానికి మారింది. కడెం ఎంపీడీవో అరుణ వైఖరికి నిరసనగా మండలంలోని 16 మంది పంచాయతీ కార్యదర్శులు తిరుగుబాటు ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కడెం ఎంపీడీవో తమకు ఇంక్రిమెంట్ చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. గత ఏడాది ఆగస్టులో రెగ్యులర్ అయిన తమకు ప్రస్తుతం ఇంక్రిమెంట్ చేయాల్సి ఉండదని ఇంక్రిమెంట్ చేసేందుకు కావలసిన అన్ని పత్రాలను ఇప్పటికే ఎంపీడీవోకు సమర్పించినట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. అయినప్పటికీ ఇంక్రిమెంట్ చేయకుండా ఎంపీడీవో అరుణ తమను తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఎంపీడీవో వైఖరికి నిరసనగా తామంతా సామూహికంగా సెలవులపై వెళ్తున్నట్లు 16 మంది పంచాయతీ కార్యదర్శులు సంతకం చేసిన సెలవుపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రమేష్‌కు అందజేశారు. తమ సమస్య పరిష్కరించే వరకు తాము విధులకు హాజరు కాబోమని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇటీవల కాలంలో ఉద్యోగుల మధ్య ఆంతర్యం పెరుగుతుందని ఈ ఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఉన్నతాధికారుల స్థానంలో ఉన్న కొంతమంది అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలు సందేహాలకు దారి తీస్తోంది. నిబంధన ప్రకారం ఇంక్రిమెంట్ చేయాల్సిన ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులకు ఇంక్రిమెంట్ చేయకుండా చేస్తున్న జాప్యం వెనుక ఆంతర్యం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులకే పై అధికారులు పని చేయకపోతే ఇక సామాన్యులకు వీరు ఏ విధంగా పని చేస్తారని పలువురు మండిపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శుల శక్తికి మించి వారిపై అధికారులు ఏదైనా ప్రతిఫలం ఆశించడంతోనే ఈ వివాదం తెరపైకి వచ్చి ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ చేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు సామూహిక సెలవులపై వెళ్తే గ్రామాలన్నీ కంపు కొడతాయని పలువురు చెబుతున్నారు. వెంటనే జిల్లా అధికార యంత్రాంగం స్పందించి కడెంలో ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శులకు మధ్య నెలకొన్న పంచాయతీని పరిష్కరించాలని సామాన్యులు సైతం కోరుతున్నారు. ఈ విషయమై కడెం ఎంపీడీవోను ఆంధ్రజ్యోతి వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె ఫోన్ ఎత్తలేదు.


జూనియర్ అసిస్టెంట్‌కు సెలవుపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎలుగుబంటి దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు



బోథ్, ఆగస్టు 24: పిప్పలదరి గ్రామానికి చెందిన ఆనందరావు తన పంట చేనులో సాయంత్రం పూట చేనులోకి వచ్చిన కోతులను వెళ్లగొడుతుండగా అక్కడే దాగి ఉన్న ఎలుగుబంటి ఒకేసారి దాడి చేయడంతో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

బోథ్, ఆగస్టు 24: బోథ్ మండల కేంద్రానికి చెందిన ఆనందపు రవితేజ(24) అనే యువకుడు శనివారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సమీపంలోని పంట చేనులోకి వెళ్లాడు. అక్కడే పురుగుల మందు సేవించడం జరిగింది. విషయం తెలిసిన కుటుంబీకులు వెంటనే బోథ్ సివిల్ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి నిర్మల్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆసుపత్రికి చేరుకోగానే మృతి చెందినట్లు సమీప బంధువుల ద్వారా తెలిసింది. మృతుడు మండల కేంద్రంలో మెడికల్ షాప్‌ను నిర్వహిస్తున్నాడు.

మహాపాదయాత్ర విజయవంతం చేయండి

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 24 : ఈ నెల 26న కదిలి పాపహరేశ్వర ఆలయానికి ఎనిమిదవ సారి చేపట్టిన మహా పాదయాత్ర విజయవంతం చేయాలని సాయి దీక్ష సేవ సమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్ రెడ్డి కోరారు. శనివారం సాయిబాబా ఆలయంలో మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థిస్తూ నటరాజ్ నగర్‌లోని శివాలయం నుండి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు. గురుస్వామి మూర్తి, సభ్యులు లక్కడి జైపాల్ రెడ్డి, నందు, జిందం గోవర్ధన్ పాల్గొన్నారు.

'ఆనందాన్ని మనమే సృష్టించుకోవాలి'

తాంసి, ఆగస్టు 24 : ఆనందానికి కారణాలను మనమే సృష్టించుకోవాలని షాకు బోదిదమ్మ అన్నారు. మండల కేంద్రం సమీపంలో గల ఇండో సాన్ సాగేంగి ఫైాన్ మనిస్ట్రీ మహా ధ్యాన్ భూమిలో గత ఐదు రోజుల నుంచి నిర్వహిస్తున్న ప్రత్యేక ధ్యాన శిబిరం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనందాన్ని అనుభవించాలనుకుంటే, ఆనందానికి కారణాలను మనమే సృష్టించుకోవాలి. బౌద్ధ దృక్కోణం నుంచి స్వచ్ఛమైన నైతికత, నైతికతను అనుసరించడం ద్వారా మనం దీనిని సాధించవచ్చునన్నారు. మనకు కావాల్సిన జీవితాన్ని సృష్టించడానికి మన ప్రవర్తన, వైఖరిని మార్చుకోవడం పూర్తిగా మనపై ఆధారపడి ఉంటుందని ఉద్బోధించారు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున బౌద్ధఉపాసిక, ఉపాసకులు హాజరయ్యారు. ధ్యాన్‌భూమి వ్యవస్థాపకులు షాకు బోదిదమ్మ బుద్ధుడి విగ్రహంతో పాటు మహనీయుల చిత్ర పటల వద్ద దీపాలను సమర్పించి సువాసన దూపం వేసి ప్రార్థనలు చేశారు.

CLASSIFIEDS

PLOT FOR SALE
★ Open Plots for sale@Warangal H/W kondamadugu Nr: AIIMS 7500/- P.Sqyd offer price:6500/- Contact: 9177871177 / 9100787578 AJH-002616

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి
క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్య గమనిక

మేనేజర్ - ఏడీవీటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
ఆదిలాబాద్ : 99854 11291, నిర్మల్ : 80966 77672

andhrajyothy.com
ఆంధ్రజ్యోతి

శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.3, కనిష్ఠం 24.2
నిర్మల్
జిల్లా వార్తలు
8
ఆదివారం 25 ఆగస్టు 2024

మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా డా. శ్రీనివాసకుమార్

- ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా డా. సరోజ

నిర్మల్ అర్బన్, ఆగస్టు 24 : నిర్మల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ శ్రీనివాస కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వర్తించిన డాక్టర్ జేవీడీఎస్ ప్రసాద్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. అలాగే ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ సరోజ అడపను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటిదాకా ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా కొనసాగిన డాక్టర్ సునీల్ రాథోడ్ నుంచి ఆమె బాధ్యతలు తీసుకోనున్నారు.

జిల్లాలో టూరిజంపై నిర్లక్ష్యం



ఆర్ అండ్ బి వసతిగృహం వద్ద నిర్మాణానికి నోచుకోని హరిత రిసార్ట్
జిల్లా కేంద్రంలోని శ్యాంఘడ్ కోట దృశ్యాలు

- జిల్లాలోని పర్యాటక ప్రదేశాల్లో కరువైన సౌకర్యాలు
- నిలిచిపోయిన హరిత రిసార్ట్ పనులు
- పర్యాటకానికి నిధుల కొరత
- ఇప్పటికైనా నిధులు మంజూరు చేయాలంటున్న స్థానికులు
- కొత్త సర్కార్ పైనే ఆశలు

నిర్మల్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : అపారమైన ప్రకృతి వనరులు, చారిత్రక కట్టడాలు, పురాతన దేవాలయాలకు నెలవుగా ఉన్న నిర్మల్ జిల్లాను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం టూరిజం కారిడార్ ఏర్పాటుకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగానే అప్పటి పర్యాటకశాఖ కమిషనర్ సైతం జిల్లాలోని టూరిస్ట్ ప్రాంతాలను సందర్శించి కారిడార్‌కు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందింప జేశారు. దాదాపు రూ.50 కోట్ల ఈ టూరిజం కారిడార్‌ను ఏర్పాటు చేయాలని తలపెట్టారు. జిల్లాలోని అన్ని పర్యాటక ప్రదేశాలను కలుపుతూ రూట్‌మ్యాప్‌ను సైతం సిద్ధం చేశారు. రైల్వేసౌకర్యం ఉన్న బాసర నుంచి ఇటు కవ్వాల్ అభయారణ్యం అటు కుంటాల వాటర్‌ఫాల్ వరకు ఈ రూట్‌మ్యాప్‌ను రూపొందించారు. నిర్మల్ టౌన్‌ను కేంద్రంగా చేసుకొని మూడువైపులా ఈ టూరిజం కారిడార్‌ను అనుసంధానం చేయాలని తలపెట్టారు. ఇందులో భాగంగానే బాసర సరస్వతీదేవి ఆలయ అభివృద్ధికి రూ.50కోట్లతో మాస్టర్‌ప్లాన్‌ను తయారు చేశారు. దీనికి అనుగుణంగా ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అప్పట్లో భావించారు. బాసర సరస్వతీ దేవి ఆలయం నుంచి మొదలుకొని మార్గమధ్యంలోని కదిలి పాపహరేశ్వరాలయం, కాల్వ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు మామడ మండలంలోని చారిత్రక బూరుగుపల్లి రాజరాజేశ్వరాలయాన్ని లింకప్ చేశారు. అలాగే నిర్మల్ టౌన్‌లోని గండిరామన్న సాయిబాబా మందిరం మల్లన్నగుట్ట హరిహర క్షేత్రంను ఈ కారిడార్ పరిధిలోకి చేర్చారు. చారిత్రక దేవాలయాలన్నింటిని సందర్శించే విధంగా టెంపుల్ కారిడార్‌ను రూపొందించిన అధికారులు ఇక సహజ సిద్ధమైన ప్రకృతి వనరులు, కోటలు, బురుజులను కలుపుతూ ఈ కారిడార్‌ను విస్తరించారు. నిర్మల్‌టౌన్‌లోని శ్యామ్‌ఘడ్, బత్తీస్‌ఘడ్‌లను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకట్టుకోవాలని భావించారు. దీనికోసం గాను ఈ రెండు హోటళ్ల వద్ద కొంతమేర పనులు కూడా చేపట్టారు. ముఖ్యంగా శ్యామ్‌ఘడ్ వద్ద ఆకర్షణీయమైన లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే కోట లోపల కూడా కొంత అభివృద్ధి పనులను చేపట్టారు. దీంతోపాటు ఈ కోట వద్ద పర్యాటకశాఖ ఓ టూరిస్ట్ ప్లాజాను కూడా నిర్మించింది. పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో ఈ కోటను సందర్శించేందుకు పర్యాటకులు వెనుకాడుతున్నారు. ఇక్కడ నుంచి ఎస్సారెస్పీ ప్రాజెక్టు, సోన్ గోదావరి పాత బ్రిడ్జి, కడెం ప్రాజెక్టులను కూడా ఈ కోటలకు లింకేజీ చేశారు. కడెం ప్రాజెక్టు సందర్శన తర్వాత కవ్వాల్ అభయారణ్యాన్ని సందర్శించే విధంగా ఈ టూరిజం కారిడార్‌లో ప్రతిపాదించారు. దీంతో పాటు నిర్మల్ సమీపంలోని కుంటాల వాటర్ ఫాల్, పొచ్చెర వాటర్‌ఫాల్‌ను కూడా ఈ టూరిజం కారిడార్ పరిధిలోకి తీసుకొచ్చారు. అయితే ఇప్పటివరకు కూడా ఏ ఒక్క టూరిజం ప్రదేశం వద్ద ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్న ఆరోపణలున్నాయి. ఈ టూరిజం కారిడార్‌కు సంబంధించి అవసరమయ్యే నిధులను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో సంబంధిత అధికారులు పనులు చేపట్టలేకపోయారంటున్నారు. కేవలం కాగితాలపై ప్రతిపాదనలకే ఈ టూరిజం కారిడార్‌ను పరిమితం చేశారే తప్ప ఎక్కడ కూడా చిత్తశుద్ధితో నిధుల మంజూరు కానీ పనులు చేపట్టడం కానీ జరగకపోవడం జిల్లా పర్యాటక రంగానికి శాపంగా మారిందని అంటున్నారు.


బాసర గోదావరిలో బోటు షికారు చేస్తున్న పర్యాటకులు (ఫైల్)

ప్రతిపాదనలకు పరిమితం.. నిధుల విడుదలలో నిర్లక్ష్యం

గత రెండేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలో టూరిజం కారిడార్ కోసం సంబంధిత శాఖ అధికారుల చేత ప్రతిపాదనలు రూపొందింపజేసింది. దీనికోసం గాను 50 కోట్ల రూపాయలతో అంచనాలను సైతం అధికారులు తయారు చేశారు. అయితే ఈ ప్రతిపాదనకు అనుగుణంగా రాష్ట్ర టూరిజం శాఖ కమిషనర్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు ఇక్కడి పలు పర్యాటక ప్రదేశాలను సందర్శించారు. ఈ ప్రదేశాల్లో చేట్టాల్సిన అభివృద్ధి పనులపై కూడా సూచనలు జారీ చేశారు. అలాగే నిధులు మంజూరు విషయమై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి నివేదికలు అందించారు. అయితే ప్రభుత్వం మాత్రం ఈ ప్రతిపాదనలను కాగితాలకే పరిమితం చేసి చేతులు దులుపుకుంది. ఎక్కడ కూడా నయా పైసా విడుదల చేయకపోవడంతో ఈ ప్రతిపాదనలు నిలిచిపోయాయి.

నిధుల కొరతతో నిలిచిపోయిన హరితరిసార్ట్

టూరిజం కారిడార్‌ను రూపొందించే క్రమంలో నిర్మల్‌ను సెంటర్ పాయింట్‌గా చేసుకోవాలని ప్రతిపాదించారు. ఇప్పటికే నిర్మల్‌లో అనుకూలమైన రవాణా సౌకర్యంతో పాటు లాడ్జిలు, ఇతర హోటళ్లు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. దీనికి తోడుగా టూరిజం శాఖ ఆధ్వర్యంలో హరిత రిసార్ట్‌ను కూడా నిర్మించే ప్రతిపాదనను చేపట్టారు. దాదాపు పది కోట్ల రూపాయలతో ఇక్కడి ఐబీలో హరిత రిసార్ట్ నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే ఎప్పటికప్పుడు నిధులు విడుదల కాకపోవడంతో ప్రస్తుతం రిసార్ట్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. నిర్మల్‌లో హరిత రిసార్ట్ నిర్మాణం జరిగినట్లయితే పర్యాటకులకు ఇది ఎంతో అనుకూలంగా ఉంటుందని చెబుతున్నారు. ఓవైపు పర్యాటకులకు విడిది సౌకర్యంతో పాటు టూరిజం శాఖకు ఆదాయాన్ని కూడా సమకూర్చే విధంగా ఈ రిసార్ట్‌ను డిజైన్ చేశారు.

కడెం హరిత రిసార్టు ప్రైవేటు పరం

కడెం ప్రాజెక్టు వద్ద గల హరిత రిసార్టును ఇటీవలే టూరిజం శాఖ నుంచి తప్పించి ఓ ప్రైవేటు సంస్థకు అప్పజెప్పారు. ప్రస్తుతం ఈ హరిత రిసార్టును ప్రైవేటు సంస్థ స్వాధీనం చేసుకొని ఆధునీకరణ పనులు చేపడుతోంది. మొన్నటి వరకు టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఈ హరిత రిసార్టు విజయవంతంగా నిర్వహించారు. అయితే రాష్ట్రంలోని మిగతా హరితరిసార్ట్స్‌ను కూడా ప్రైవేటు పరం చేస్తున్న క్రమంలోనే కడెం రిసార్టును కూడా ప్రైవేటు సంస్థకు అప్పజెప్పారు. అయితే దీనిపై స్థానిక ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేస్తుండడంతో ఈ వ్యవహారం గందరగోళానికి కారణమవుతోందంటున్నారు. కడెం ప్రాజెక్టులో బోటింగ్‌కు కూడా అవకాశం ఉంది.

కొత్త సర్కారుపైనే ఆశలు

కాగా టూరిజం కారిడార్‌కు అవసరమైన నిధులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించాలని కోరుతున్నారు. ఓ వైపు యాత్రికులను ఆహ్లాదంతో పాటు మరోవైపు సర్కారుకు ఆదాయాన్ని సమకూర్చే ఈ కారిడార్ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తామంటూ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనపై జిల్లావాసులు, యాత్రికులు పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకుంటున్నారు. నిలిచిపోయిన హరిత రిసార్ట్ పనుల కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని కోరుతున్నారు. అలాగే బాసరకు మాస్టర్ ప్లాన్ కోసం నిధులను, కడెం ప్రాజెక్టు, కవ్వాల్ అభయారణ్యంతో పాటు తదితర వాటి అభివృద్ధికి కూడా అవసరమైన మేరకు నిధులను విడుదల చేయాలంటున్నారు. జిల్లాకు చెందిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై అవసరమైన మేరకు ఒత్తిడి తీసుకువచ్చి నిధులు విడుదలయ్యేందుకు చొరవ తీసుకోవాలంటున్నారు.

భక్తులతో కిటకిటలాడిన కదిలి

- 60 కిలోమీటర్ల దూరం నుంచి పార్డి(బి) గ్రామస్థుల పాదయాత్ర
- భక్తులకు లింబా(కె) గ్రామస్తుల అన్నదానం


రాజరాజేశ్వర స్వామి పల్లకితో కదిలి వచ్చిన పార్డి(బి) గ్రామస్థులు

దిలావర్‌పూర్, ఆగస్టు 24 : శ్రీ పాపహరేశ్వర స్వామి కొలువుదీరిన పాపన్న లొద్ది శనివారం వేళల్లో వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. మూడో శ్రావణ శనివారం కావడంతో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భారీగా తరలివచ్చారు. గోముఖ గుండంలో పవిత్ర స్నానాలు చేసి పాపహరేశ్వర స్వామి దర్శన భాగ్యం కోసం గంటల తరబడి బారులు తీరారు. మాతాన్నపూర్ణేశ్వరి దేవిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. పాపన్న దర్శనం కోసం 60 కిలోమీటర్ల దూరం నడిచి వచ్చిన పార్డి(బి) గ్రామస్థులు పాపహరేశ్వర స్వామి దర్శనం కోసం కుబీర్ మండలం పార్డి(బి) గ్రామస్తులు సుమారు 60 కిలోమీటర్ల మేర దూరం నుంచి పాదయాత్రగా వచ్చారు. ఆ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో మోసుకుంటూ బాజా భజంత్రీలతో వచ్చారు. రాజరాజేశ్వర స్వామి విగ్రహాలను ఇక్కడి గోముఖ గుండంలోని పవిత్ర జలాలతో శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. గత 35 సంవత్సరాలుగా ఈ తంతు ఆనవాయితీగా వస్తోందని ఆ గ్రామస్థులు తెలిపారు.

అన్నదానం చేసిన లింబా(కె) గ్రామస్థులు

కుంటాల మండలం లింబా(కె) గ్రామస్తులు శనివారం కదిలి పాపహరేశ్వర స్వామి దర్శనం కోసం వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఇక్కడ సేవలను అందించేందుకు మొత్తం ఊరుఊరే తరలివచ్చింది. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో మూడో శనివారం లింబా(కె) గ్రామస్తులు అన్నదానం చేయడం ఆనయివాతీగా వస్తున్నట్లు ఆ గ్రామస్తులు తెలిపారు.

'ప్రజలు ఇబ్బందులు పడకుండా పారిశుధ్య పనులు'



నిర్మల్ కల్చరల్, ఆగస్టు 24 : నిర్మల్ ప్రజలు భారీ వర్షాలతో ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు చైర్మన్ ఈశ్వర్ తెలిపారు. శనివారం 33 వార్డులో ఆయన పర్యటించారు. భాగ్యనగర్‌లోని రాధాకృష్ణ మందిర ప్రాంతంలో మురికి నీరు, చెత్త నాళాల్లోంచి తొలగింప జేశారు. పలు ప్రాంతాల్లో పర్యటించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు నీటిని తొలగించాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కాలనీ వాసులు సమస్యలు తెలిపారు.

సదా మీ సేవలో...
పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్న యెడల ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..
నిర్మల్ - 99854 03060
భైంసా - 81258 56776
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451

హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ పంపిణీలో బయటపడిన మోసం

- దస్తురాబాద్ మండలంలో పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు
- శుక్రవారం సిలిండర్ల వాహనం పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- శనివారం సాయంత్రం తనిఖీలు నిర్వహించిన లీగల్ మెట్రాలజీ అధికారులు
- ఒక్కో సిలిండర్‌లో 3 నుంచి 5 కిలోల వరకు వంట గ్యాస్ తక్కువ వచ్చినట్లు వెల్లడి
- సంతోష్ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకుంటామన్న జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి భూలక్ష్మి


29.5 కిలోలు ఉండాల్సిన హెచ్‌పీ గ్యాస్ ఫుల్ సిలిండర్ 25 కిలోల 760 గ్రాములు మాత్రమే చూపిస్తున్న దృశ్యం


వివరాలు వెల్లడిస్తున్న జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి భూలక్ష్మి


సిలిండర్లను తూకం వేయిస్తున్న తూనికలు, కొలతల అధికారి

నిర్మల్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : దోపిడీకి కాదేది అనర్హం అన్నట్లుగా కొంతమంది కేటుగాళ్లు వ్యవహరిస్తు న్నారు. ప్రతీరంగంలో దోపిడీకి పాల్పడుతూ సామాన్యులపై పెను భారాన్ని మోపుతున్న కొంతమంది నిత్యం ఏదో ఒకచోట పట్టుబడుతూ తమ మోస పూరిత వైఖరిని బయటపెడుతూనే ఉన్నారు. చివరికి వంటగ్యాస్‌లో కూడా దోపిడీకి పాల్పడుతూ సామాన్యుల జేబుకు చిల్లులు పొడుస్తున్న ఘటన జిల్లా లోని దస్తురాబాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. నిర్మల్‌కు చెందిన హెపీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సామాన్యులను మోసగించేందుకు చేస్తున్న తదంగం ఎట్టకేలకు బయటపడింది. వివరాల్లోకి వెళ్తే దస్తురాబాద్ మండల కేం ద్రంలో ఎప్పటిలాగే వంట గ్యాస్ సప్లై చేస్తూ వచ్చే వాహనం శుక్రవారం వచ్చిం ది. ఈ వాహనంలో గ్యాస్ సిలిండర్‌ను తీసుకున్న ముగ్గురు వినియోగదారులు తమకు సిలిండర్ కనీసం నెల రోజులు కూడా రావడం లేదని చర్చించుకున్నారు. వాహనం నుండి సిలిండర్ తీసుకున్న వెంటనే తూకం వేసి చూడడంతో ఒక్కో సిలిండర్‌లో మూడు కిలోలల వరకు వంట గ్యాస్ తక్కువ ఉన్నట్లు తేలింది. దీంతో సిలిండర్లు సప్లై చేస్తున్న వారిని నిలదీసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం సిలిండర్ల వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో పోలీసులు లీగల్ మెట్రాలజీ అధికారులకు సమాచారం అందించారు. శనివారం సాయంత్రం జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి భూలక్ష్మి దస్తురాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సంబంధిత సిలిండర్లను తూకం వేశారు. మొత్తం వాహనంలో 63 సిలిండర్లను తూకం వేయగా ఒక్కో సిలిండర్‌లో 3 కిలోల నుంచి 5 కిలోల వరకు గ్యాస్ తక్కువగా ఉన్నట్లు తేలిందని లీగల్ మెట్రాలజీ అధికారి భూలక్ష్మి తెలిపారు. సంబంధిత సంతోష్ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.



దస్తురాబాద్ పోలీసుస్టేషన్‌కు తరలించిన సిలిండర్ల వాహనం ఇదే

ఉత్తమ డిపో మేనేజర్‌గా ప్రతిమారెడ్డికి అవార్డు ప్రదానం

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 24 : నిర్మల్ టీజీ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి రాష్ట్ర ఉత్తమ మేనేజర్‌గాద శనివారం అవార్డు అందుకున్నారు. ఆర్టీసీ కళాభవన్ ప్రగతి చక్ర అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ చేతుల మీదుగా ప్రతిమారెడ్డి అవార్డు స్వీకరించారు. ఆర్టీసీ ఆదాయం 28 లక్షల నుండి 40 లక్షల వరకు పెంపు కోసం ఆమె చేసిన కృషికి ఫలితంగా ఈ అవార్డును అందజేశారు. కార్మికుల్లో ఉత్సాహం నింపి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా అనునిత్యం సంస్థ అభివృద్ధికి ఆమె చేసిన కృషిని ప్రశంసించారు. అవార్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్టు మేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. నిర్మల్ డిపో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.



అవార్డు స్వీకరిస్తున్న మేనేజర్ ప్రతిమారెడ్డి

ముథోల్‌లో చోరీ

ఏడు తులాల బంగారం, నగదు ఎత్తుకెళ్లిన దొంగలు


వివరాలు తెలుసుకుంటున్న ఏఎస్పీ

ముథోల్, ఆగస్టు 24 : మండల కేంద్రంలోని సాయిమాధవ్‌నగర్‌లో గల వెంకటేష్ అనే వ్యక్తి ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగింది. ఇంటిలోని ఏడు తులాల బంగారంతో పాటు నగదు అపహరణకు గురైంది. ఎస్సై సాయికిరణ్ కథనం ప్రకారం బాధితుడు వెంకటేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి 23వ తేదీన ఉదయం 10 గంటలకు ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి హైదరాబాద్ వెళ్లాడు. అయితే 24వ తేదీ ఉదయం హైదరాబాద్ నుంచి తిరిగి ముథోల్‌లోని తన ఇంటికి చేరుకున్నారు. తన ఇంటికి తాను వేసిన తాళం కాకుండా వేరే తాళం వేసి ఉండటంతో అనుమానం వచ్చి తాళం పగలగొట్టి ఇంట్లో చూశాడు. దీంతో బీరువాలో ఉన్న ఏడు తులాల బంగారంతో పాటు మరికొంత నగదు దొంగతనానికి గురైనట్లు గుర్తించాడు. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. దీంతో ఎస్సై సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఫింగర్ ప్రింట్ సేకరించారు. ఈ విషయం తెలుసుకున్న భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్ సంఘటన స్థలంకు చేరుకుని పరిశీలించి పలు వివరాలను బాధితుల నుంచి తెలుసుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సాయికిరణ్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

31 లోగా ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాల దరఖాస్తు చేసుకోవాలి

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 24 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన యువతి యువకులు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాలకు ఈ నెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, టెన్త్ పాసైనవారు అర్హులన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ, పీజీ, ఎంఏ, ఎంకాం, బీఎల్ఐసీ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. వివరాలకు 9010295910 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

నీట్ పీజీ పరీక్షల్లో మెరిసిన యశస్వి

- జాతీయస్థాయిలో 1785 ర్యాంక్



నిర్మల్ అర్బన్, ఆగస్టు 24 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్‌లో నివాసం ఉంటున్న డా. యశస్వి చెరుపెల్లి తాజా నీట్ పీజీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంక్ సాధించారు. ఉస్మానియా మెడికల్ కళాశాల నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసిన డా. యశస్వి జాతీయ స్థాయిలో నిర్వహించిన పీజీ ఎంట్రన్స్ పరీక్షలో 1785 ర్యాంక్ పొందారు. ఇది రాష్ట్ర స్థాయిలో అయితే 50 లోపు ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. సోన్ మండలం కడ్తాల్ గ్రామానికి చెందిన అధ్యాపకుడు సిహెచ్. భూమేష్, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు త్రివేణిల కూతురైన యశస్వి బాల్యం నుంచి చదువుల్లో దిట్ట. ఎంబీబీఎస్ ఎంట్రన్స్‌లో వందలోపు ర్యాంక్ పొందారు. ఉస్మానియాలో డిగ్రీ పూర్తి చేశారు. తాజాగా నిర్వహించిన నీట్ పీజీ పరీక్షల్లో జాతీయ స్థాయిలో అరుదైన ర్యాంక్ పొందడం పట్ల ఆమెను వైద్యులు, బంధుమిత్రులు అభినందిస్తున్నారు. జాతీయ స్థాయిలో ఎయిమ్స్ సహా ఉస్మానియా గాంధీ మెడికల్ కళాశాలలో భారీగా డిమాండ్ ఉన్న రేడియాలజీ, డెర్మటాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ ఇలాంటి విభాగాల్లో ఆమెకు సీటు దక్కుతుందని భావిస్తున్నారు. తన సీనియర్ల సన్నిహితుల సలహా మేరకు పీజీ ఉన్నత విద్యాభ్యాసం చేసి, వైద్యురాలిగా స్థిరపడి పేదలకు వైద్యం అందిస్తానని డాక్టర్ యశస్వి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 24 : నిర్మల్ పట్టణంలోని పాత బస్టాండ్, చింతకుంట వాడ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 9 నుండి 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. 11 కేవీ మొదటి ఫీడర్ మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఘనంగా రాజ్‌గురు జయంతి


రాజ్‌గురు జయంతిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

కుంటాల, ఆగస్టు, 24 : మండల కేంద్రం కుంటాల స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో శనివారం అమర వీరుడు శివరాం రాజ్‌గురు జయంతిని ఘనంగా నిర్వహించారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప వీరుడని, నేడు మనం స్వాతంత్రాన్ని అనుభవిస్తుంది అలాంటి గొప్ప వీరుని వీరోచిత పోరాటమని డైరెక్టర్ ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.